# యూదా సువార్తీకరణ ప్రణాళికలో యేసు యొక్క ప్రథమ ఫలములు

## (The Firstfruits of Jesus' Jewish Evangelism Program)

## ఉపోద్ఘాతము

*అట్టి రక్షణ ప్రభువు బోధించుట చేత ఆరంభమై, దేవుడు తన చిత్తానుసారముగా సూచక క్రియల చేతను, మహాత్కార్యములచేతను, నానా విధములైన అద్భుతముల చేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుటచేతను, వారితో కూడ సాక్ష్యమిచ్చుచుండగా వినినవారిచేత మనకు దృఢపరచబడెను.* *హెబ్రీ. 2:3,4*

పైన చెప్పినది "అప్తొలుల కార్యములు" అని పిలువబడు లూకా వృత్తాంతముల యందు సంభవించినది. దేవుని కొరకు యేసు కట్టు తన సంఘపు నిర్మాణములో పరిశుద్ధాత్ముడు దేవుని కుమారునితో సహకరించినాడు. పరిశుద్ధాత్మ సన్నిధి మనము "అంత్య దినములలో" జీవిస్తున్నామని సూచిస్తుంది (అపొ. కార్య. 2:17).

మానవ జాతినుండి దేవుని నిత్య రాజ్యమునకు పిల్లలను సమకూర్చు యేసు చివరి ప్రణాళిక ఇప్పుడు సంభవిస్తుంది (1 కొరింథీ. 10:11; 2 పేతురు 1:10,11). అపొస్తలుడైన పౌలు దృశ్యమంతటిని మన కొరకు వెలుగులో ఉంచాడు.

*సృష్టి యావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవ వేదనపడుచున్నదని యెరుగుదుము. అంతేకాదు, ఆత్మ యొక్క ప్రథమ ఫలముల నొందిన మనము కూడ దత్తపుత్రత్వము కొరకు, అనగా మన దేహము యొక్క విమోచనము కొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము.* *రోమా 8:22,23*

పరిశుద్ధాత్మతో మన వ్యక్తిగత సహవాసమునుబట్టి విశ్వాసులైన సంఘసభ్యులు ఆనందించు అనేక ప్రయోజనముల కొరకు సృష్టిలో దేవుని ఉద్దేశమునుగూర్చిన దృశ్య మిది. రోమా 8:5-27 చూడండి. "నాయందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులో నుండి జీవజల నదులు పారును" (యోహాను 7:38) అని యేసు చెప్పినప్పుడు క్రైస్తవుల జీవితములలో "ఫలము" యొక్క ఫలితమును గూర్చి యేసు మాట్లాడియున్నాడు.

పౌలు క్రైస్తవ ప్రవర్తన మరియు వ్యక్తిత్వము నందు ఫలము యొక్క తొమ్మిది మూలకాలను చెప్పియున్నాడు (గలతీ. 5:22,23). క్రైస్తవులు "శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసియుండగా" (గలతీ. 5:24) యేసు చెప్పిన శక్తులు సంభవిస్తాయి. మనము ప్రాచీన స్వభావమును తీసివేసి నవీన స్వభావమును ధరించుకొనియుండగా "జీవజలనదులు" అను క్రీస్తు వైఖరులు దేవుని కుమారులు కుమార్తెల నుండి ప్రవహిస్తాయి (ఎఫెసీ. 4:22-24; 2 కొరింథీ. 6:18). క్రైస్తవులు "జీవ వాక్యమును చేత పట్టుకొని, లోకమందు జ్యోతులవలె కనబడుచున్నారు." (ఫిలిప్పీ. 2:16). పరిశుద్ధాత్మ సహకారంతో యేసు నడిపింపులో కట్టబడు ప్రతి సంఘము మరియు బోధకులు అపొస్తలుల కార్యములలో ఆయన సువార్తీకరణ ప్రణాళిక ద్వారా తండ్రి యైన దేవుని ఆలయమైయున్నారు. పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు అక్కడ నివసిస్తాడు (తీతు 3:5; ఎఫెసీ 1:13,14; 2:19-22).

## పాఠము

అంత్యదినముల మొదటి రోజున యేసు గొప్ప సువార్త కూడికను నిర్వహించి నాడు (అపొ. కార్య. 2:1-4; 11:15,16). మూడు వేలమంది యూదులు మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందినారు; ఆ విధముగా, పరిశుద్ధాత్ముడు వ్యక్తిగతముగా వారిలో నివసించుట "ప్రథమ ఫలములు"గా ఆనందించుటకు వారిని బలపరచెను (అపొ. కార్య. 2:41).

నేడు యేసుక్రీస్తు యొక్క ప్రత్యేక సంఘములు దేవుని ఆలయములు; ఎందు కనగా ఆయన పరిశుద్ధాత్మ సభ్యులలో నివసించుచున్నాడు. ఈ సంఘములు ఎవరు? వారు వారి మొదటి ప్రేమను విడిచిపెట్టని వారు (ప్రకటన 2:4). దేవుడు తన పిల్లలను శిక్షణలో అభివృద్ధిపరచుటలో భాగముగా శ్రమలను అంగీకరించినవారు (ప్రకటన 2:10; 12:11). వారు తమ పాపముల విషయమై మారుమనస్సు పొంది ఫలములు ఫలించు వారు (ప్రకటన 2:16, 22; లూకా 3:8). వారు "మేల్కొనిన" వారై నశించిన దానిని వెదకి రక్షించు యేసు పరిచర్యను చురుకుగా కొనసాగించువారు (ప్రకటన 3:2).

వారి మూలరాయి యేసుక్రీస్తు మరియు వారి పునాది అపొస్తలుల బోధ అయిన ఈ సంఘములు, వారి సమూహములో దేవుని ఆలయమైయున్నారు (మత్తయి 21:42; 1 పేతురు 2:6-8; 1 కొరింథీ. 3:9,10). వారు "తెరువబడిన విశ్వాస ద్వారము" యొక్క ఉద్దేశముపై కేంద్రీకరింపబడిన "ఏకదృష్టి" దృక్పథము కలిగియున్నారు. దేవుడు యేసు క్రీస్తు ద్వారా ఈ ద్వారమును మానవులందరి కొరకు తెరచి ఉంచాడు (ప్రకటన 3:8,9; అపొ. కార్య. 14:27; మత్తయి 6:22). పరలోకములో దేవుని సింహాసనము యెదుట వారి "దీపస్తంభము" నిలువబడిఉన్న, "క్రీస్తునందు" దేవుని సంఘములు భూమిమీద దేవుని ఆలయమైయున్నవి (రోమా 16:16; ప్రకటన 1:20; 2:5). ఏదైనా ఒక ప్రత్యేకమైన సంఘము "చల్లగానో వేడిగానో" లేకుండ ఉండి మరియు యేసు తన నోట నుండి వాటిని ఉమ్మివేయక ఉన్నప్పుడు వారి దీపస్తంభములు దేవుని సింహాసనము యెదుట నిలిచి ఉంటాయి (ప్రకటన 3:15).

అపొస్తలుడైన యోహాను పొందిన బయల్పాటు, అపొస్తలుల కార్యములలో యేసు సంఘములను కట్టిన ముప్పై సంవత్సరముల తరువాత ఇచ్చియుండవచ్చును. పైన తెలిపిన వచనముల నుండి, వీటిలో ఆసియాలోని ఏడు సంఘములను యేసు విలువకట్టుట మనము వింటాము. సంఘము కూడుకొను స్థలము ఎదుట ఉన్న పేరును సూచించు బోర్డులు పరలోకములో దేవుని సింహాసనము యెదుట వారి దీపస్తంభములు ఇంకా వెలుగుచున్నవని అర్థము కాదు అని మనమర్థము చేసికొని యున్నాము. యూదా నాయకులను యేసు హెచ్చరించినాడు:

> *కాబట్టి దేవుని రాజ్యము మీ యొద్ద నుండి తొలగింపబడి, దాని ఫలమిచ్చు జనులకియ్య బడునని మీతో చెప్పుచున్నాను* మత్తయి 21:43

ఇప్పుడు వారి దీపస్తంభములు పరలోకములో నిలువబడియున్న సంఘములకు దేవునిరాజ్యము కొరకు ఫలములను ఫలించు దీవెన మరియు బాధ్యతను యేసు ఇచ్చియున్నాడు. వారు, రోమాలోనో లేక భూమి మీద ఉన్న మతశాఖల వారి ప్రధాన కార్యాలయముల వద్దో నిలబడరు. ప్రత్యక్షముగా, అపొస్తలుల కార్యములలో స్థాపించ బడిన సంఘములు వారి పిలుపును అర్థము చేసికొన్నారు (ఎఫెసీ. 4:3).

సంఘ సభ్యులలో పరిశుద్ధాత్ముడు నివసిస్తున్నట్లయితే, క్రీస్తు సంఘములు వారి భౌగోళిక ప్రాంతములలో స్వయం ప్రతిపత్తిగల దేవుని ఆలయములని మనము అర్థము చేసికొనియున్నాము. దేవుని రాజ్యములో ఫలములు ఫలించుట కొరకు వారు జీవించిఉన్నారు. ప్రతి సభ్యుని ఎదుగుదల దేవుని రాజ్యము కొరకు ఫలమైయున్నది (కొలొస్స 1:27; గలతీ. 4:19; యాకోబు 1:21). మనము ఆత్మీయముగా దైవత్వపు "దేవ స్వభావము" లోనికి ఎదుగుతాము (2 పేతురు 1:4). మానవజాతిని సృజించుట కొరకు ఇది దేవుడు ముందుగా నిర్ణయించిన ఉద్దేశమైయున్నది (రోమా 8:28-30). మనము ఇతరులకు ఉప్పు వెలుగుఎలా అయ్యామనేది, "మనలో" ఉన్న ఆత్మ యొక్క ఫలము తెలుపుతుంది. (మత్తయి 5:13-16; గలతీ. 5:22, 23; 2 పేతురు 1:8). దేవుని కొరకు మరియు మన కొరకు పరలోకములో ధనము సమకూర్చుకొనుటకు ఇది కూడా ఒక మార్గము (మత్తయి 6:20). కుమ్మరివాని చేతిలోని మట్టి కుమ్మరికి మహిమనిస్తుంది (రోమా 9:19-21). దేవునికుమారుడు దేవుని నిధి. క్రైస్తవులు మట్టి, యేసు ఇప్పుడు దానితో దేవుని కుమారుని అభివృద్ధి పరచుటకు పనిచేస్తున్నాడు. "మనము జయించినట్లయితే," తీర్పు దినమున ఇది మన నిధి అవుతుంది (ప్రకటన 3:21; 21:7).

అపొస్తలుల కార్యములలోని వివిధ ప్రాంతములలోని సంఘ సభ్యుల యొక్క గుణ గణములను మనమిప్పుడు గమనించుదము. ఈ సమాచారము మనము పత్రికలు చదువుటకు సహాయపడుతుంది.

1. **యెరూషలేము:** యేసు యెరూషలేము ఉద్యమములో ఐదువేల కన్న ఎక్కువ మంది మార్పు చెందినారు; అయితే, బహుశా సంఘ సభ్యులలో అనేకులు "సంఘమునకు గొప్ప హింస కలిగినందున" (అపొ. కార్య. 8:1), దానికి ముందు గాని తరువాతగాని పట్టణమును విడిచిపెట్టి వెళ్ళినారు. యేసు తిరిగి పరలోకమునకు వెళ్ళిన తరువాత మొదటి పెంతెకొస్తు ఉత్సవమును జరుపుకొనుటకు వారు వివిధ దేశములనుండి వచ్చినవారు. క్రొత్తగా మార్పుచెందినవారిలో గ్రీకు యూదులు (హెల్లేనీయులు) హెబ్రీ యూదులు ఉన్నారు. హెల్లేనీయులు అనగా గ్రీకు భాషను ఒకవేళ గ్రీకు సంస్కృతిని అలవరచుకొన్న యూదులు.

"తిరిగి జన్మించిన" ఈ యూదులు తిరిగి వారి ఇళ్ళకు వెళ్ళినప్పుడు, అపొ. కార్య. 2:9-11లో చెప్పబడిన స్థలములన్నింటిలో ప్రభువు సంఘములు స్థాపింపబడి ఉంటాయి. గ్రుడ్డివాడైన సౌలు దమస్కునకు వచ్చునప్పటికి అక్కడ అననీయ అను శిష్యుడు ప్రభువు సంఘ సభ్యుడుగా ఉన్నట్లు మనకు తెలుసు (అపొ. కార్య. 9:10-12). బహుశా కొంతమంది ఇతర అపొస్తలులో లేక ఆత్మ వరము కలిగిన ఇతర సువార్తికులో దమస్కులో దేవుని రాజ్యమును బోధించిఉంటారు. మార్పుచెందిన యూదులు తిరిగి వారి ఇళ్ళకు వెళ్ళుట వలన చాలాముందుగానే ఫేనీకే, కుప్ర, అంతియొకయ మరియు కురేనియలలో కచ్చితముగా సంఘములు ఉనికిలో ఉండి ఉంటాయి (అపొ. కార్య. 11:19,20). ఈ సంఘములలోని సభ్యులు "యూదా మతములోనికి మార్పుచెందిన" కొంతమంది అన్యులతో కలిసిన యూదులై ఉంటారు (అపొ. కార్య. 2:11). పిసిదియ అంతియొకయలో పౌలు తన శ్రోతలను, "సహోదరులారా, అబ్రాహాము వంశస్తులారా, దేవునికి భయపడువారలారా" (అపొ. కార్య. 13:26) అని సంబోధించినాడు.

2. యేసు విజయవంతమైన తన సువార్త ఉద్యమమును యూదయలోని యూదులకు, సమరయ, మరియు గలిలయ వరకు విస్తరింపజేసినాడు (అపొ. కార్య. 9:31). అపొస్తలుడైన పౌలు దమస్కును విడిచి అరేబియాకు వెళ్ళి అక్కడ మూడు సంవత్సరములు దేవుని రాజ్యమును ప్రకటించెను. అతడు సిరియా, కిలికియాలో బోధించుటకు వెళ్ళక ముందు పదిహేను రోజులు యెరూషలేములో ఉండుటకు వెళ్ళినాడు. కిలికియాలోని తార్సు అతని స్వస్థలము. పౌలు, యెరూషలేములో కొర్నేలీ సంఘటన, "అపొస్తలులు, సహోదరుల" ద్వారా అంగీకరించబడనంత వరకు అన్యులకు "యాజక విధియైన దేవుని సువార్త ప్రకటించుట" ప్రారంభించ లేదు (అపొ. కార్య. 11:1; రోమా 15:16).

3. ఈ పాఠము యొక్క గురి, యేసు సువార్తీకరణ ఉద్యమములో కొన్ని ప్రత్యేక వ్యూహాత్మక విరామములలో సంఘములలో తయారైన సభ్యత్వమును గుర్తించుట. ఇది పత్రికలు చదువుటకు మన చారిత్రక మరియు సాహిత్య విశ్లేషణలో సహాయపడు తుంది. ఉదాహరణకు, హెబ్రీ పత్రిక

ఒక సంఘమునకో, లేక ప్రత్యేక ప్రాంతములో యూదులు, యూదా మత ప్రవిష్టులతో కలిసి ఉన్న సంఘముల సమూహమునకో వ్రాశాడని మనము ముగింపునకు వచ్చియుండవచ్చును. పత్రిక పొందినవారి మధ్య ఒకసారి హెబ్రీ గ్రంథకర్త సంచరించియుంటాడు. తిమోతి విడుదల కాగానే అతడు వారి యొద్దకు తిరిగి రావాలని ప్రణాళిక వేసుకొని యున్నాడు (హెబ్రీ. 13:19,23). ఈ యూదులు మార్పు చెందిన దగ్గర నుండి వీరు పత్రిక పొందిన సమయమునకు మధ్య చాలా కాలము గడచి ఉంటుంది (హెబ్రీ. 3:12-14; 5:11,12; 10:32-36). ఈ పత్రిక, పౌలు మూడు సంవత్సరములు బోధించిన అరేబియాకో లేక తార్సు లేక దమస్కులాంటి అనేక స్థలములకో వెళ్ళినట్లు ముద్రవేయబడి ఉంటుంది. ఇశ్రాయేలు ప్రాంతమునకు బయట అనేక ప్రాంతములలో యూదులు మార్పుచెందినారు. రోమా పత్రిక వ్రాయుట కొరకు పౌలు ఉద్దేశమును మనమర్థము చేసికొనుటకు దీనిని మన మనస్సు నందుంచుకొనుట ప్రాముఖ్యము. యేసు ప్రత్యకముగా యూదుల సంఘ మునో మరియు అన్యుల సంఘము కట్టుటకు ఆశ కలిగిలేడు (ఎఫెసీ. 3:6). హెబ్రీ పత్రిక గ్రీకు భాషలో వ్రాయుట వలన, ఇది యెరూషలేములోని సంఘములకు వ్రాయబడలేదని మనము ముగింపునకు రావచ్చును.

ఈ పత్రిక వ్రాయుటకు కారణం, అనేకులు ప్రకటిస్తున్నట్లు వారు యూదా మతానికి తిరిగి వెళ్ళటం కాదు. దేవుని కుమారులుగా అభివృద్ధి చెందుట కొరకు శ్రమల ప్రణాళిక ద్వారా దేవుని క్రమశిక్షణలో వారు విశ్వాసమును కోల్పోవుట వలన ఈ పత్రిక వ్రాయబడినది (హెబ్రీ. 10:35; 12:4-11). వారు బోధకులుగా అభివృద్ధిచెంద లేదు. మూల పాఠములు బోధించుటకు వారికి మరొకరి సేవలుఅవసరమైయున్నవి (హెబ్రీ 6:1-4). వారింక దేవుని కొరకు ఫలాలను ఎంతమాత్రమును ఫలించుట లేదు (హెబ్రీ. 6:7,8). వారికి ఒకరితో ఒకరికి మంచి సహవాసము ఉన్నది అయితే, దేవుడు ఆదివారము ఆరాధన కంటే మరియు సంఘ వనసమారాధనల కంటే క్రీస్తు సంఘముల నుండి అధికముగా కోరుకొంటున్నాడు. బోధకులు లోకములో నశించిన వారికి ప్రకటించాలని యేసు ఎదురుచూస్తున్నాడు. సువార్తికులు సంఘములకు మూల పాఠములను బోధించవలసిన అవసరం లేదు.

**4.** "అట్లయితే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసి యున్నాడు" (అపొ. కార్య. 11:18). కొర్నేలీ అంగీకారముతో దేవుని వాక్యము బయటికి వెళ్ళిన తరువాత "కుప్రీయులు కొందరును కురేనీయులు కొందరును వారిలో ఉండిరి. వీరు అంతియొకయకు వచ్చి గ్రీసు దేశపు వారితో మాటలాడుచు ప్రభువైన యేసును గూర్చిన సువార్త ప్రకటించిరి (అపొ. కార్య. 11:20). ఈ పనిని ప్రోత్సాహపర చుటకు యెరూషలేములోని సంఘము బర్నబాను అంతియొకయకు పంపించినది, మరియు"బహుజనులు ప్రభువుపక్షమున చేరిరి" (అపొ. కార్య. 11:24). బర్నబా పౌలును తార్సు నుండి సిరియాలోని అంతియొకయకు తీసికొనివచ్చినాడు. తరువాత వారు ఒక సంవత్సరము అక్కడ ఉండి యూదుల/ అన్యుల క్రీస్తు సంఘమును దృఢముగా నిర్మించినారు (అపొ. కార్య. 11:25,26).

అదే సమయములో, ఒక వేళ ఈ సంవత్సర కాలములోనే రోమా చక్రవర్తియైన క్లౌదియ కాలములో అగబు గొప్ప కరవును గూర్చి ప్రకటించినాడు. క్లౌదియ క్రీ.శ. 41-54మధ్య పరిపాలించి నాడు. పౌలు తన రెండవ సువార్త ప్రయాణములో కొరింథుకు వచ్చినప్పుడు క్లౌదియ చక్రవర్తి ఇంకా పరిపాలిస్తున్నాడని మనకు తెలుసు. "అపొస్తలుల కార్యములులోని ప్రయాణములు," రెండవ భాగము, మూడవ పాఠమును దయచేసి తిరిగి పరిశీలించండి. ఈ కాల పట్టిక విలువైనదైనట్లయితే, పది సంవత్సరముల కాలములో యూదులని చెప్పుకొంటున్న వారికి యేసు సువార్త ప్రకటించినాడని మనము నిశ్చయించవచ్చును మరియు ఒక వేళ ఆయన అన్యులకు ఉద్యమము ప్రారంభించక ముందు అంతకన్న తక్కువ సమయము కావచ్చును. ఇది దేవుడు అబ్రాహాముతో, ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధనల ప్రాముఖ్యతను మనమర్థము చేసికొనుటకు సహాయపడును. దేవుడు ఈ ప్రజలను పదిహేను వందల సంవత్సరములు ఈ నిబంధన క్రింద బాల శిక్షకులుగా ఉంచెను. వారి వ్యక్తిగత ఉపయోగము కొరకు యేసు బోధించుచు, అద్భుతములు చేయుచు మూడు సంవత్సరములు గడిపినాడు. వారు ఆయనను సిలువకు మేకులతో కొట్టినారు; అయినప్పటికి, అపొస్తలులు పొందిన ఆత్మ బాప్తిస్మము మరియు ఆత్మ నడిపింపులో ఉన్న ఇతర ప్రజల ద్వారా తీవ్ర సువార్తీ కరణ యొక్క మొదటి ఉపయోగమును వారికిచ్చినాడు. అనేకులుమార్పు చెందక పోయినప్పటికి, యూదులకు ఆయన సువార్తను తీసికొని పోవుటకు యేసు, నూతన దేవుని ఇశ్రాయేలైన సంఘము కొరకు ఎదురు చూస్తున్నాడు. (రోమా 11: 11-15, 26; గలతీ. 6:16).

యూదా సువార్తీకరణ జరుగుచున్న సమయములో సాతాను వ్యతిరేకత చురుకుగా ఉన్నది. మూడవ భాగము, ఐదవ పాఠము చూడండి. సాతాను యూదులను, రోమా పాలకులను ఇద్దరిని ఉపయోగించినాడు. వారి స్వదేశస్థుల వలన యూదా సంఘ సభ్యులు పొందిన శ్రమలను గూర్చి పౌలు మనకుకొంత పరిజ్ఞానమును ఇచ్చి యున్నాడు. ఒకవేళ, ఇశ్రాయేలులో మరియు ఆసియాలో సంఘములపై యూదులు మోపిన నిందల కుప్పలతో, అన్యులు "ప్రవేశించిన" తరువాత యూదుల నుండి థెస్సలొనీకయులు పొందుచున్న నిరాదరణతో అతడు పోల్చిచెప్పినాడు (1 థెస్స. 2:14-16). స్వనీతిపరులైన పరిసయ్యులు అనగా యూదులు యేసును అంగీకరించ లేదు (అపొ. కార్య. 15:5). స్వనీతిపరులైన మత ప్రజలు భూమి మీద అధిక దుష్టులై నిందించువారుగా నిరూపింపబడినారు (లూకా 11:37-54; గలతీ. 4:17).

రోమా చక్రవర్తిగా తిబెరియ (క్రీ.శ.12-37) తరువాత కాలిగుల ( క్రీ.శ. 37-41) వచ్చినాడు. ఇతడు తన్నుతాను దేవుడుగా పరిగణించుకొనినాడు. ఇది చివరకు క్రైస్తవుల శ్రమలకు ఆధారమయినది; అయితే రోమనుల చేతిలో ఆట బొమ్మలాంటి రాజైన రెండవ తరము వాడైన హేరోదు చేతిలో యాకోబు చంపబడినాడు (అపొ. కార్య. 12:1-4). అతడు ఇది చేసిన తరువాత యూదులను సంతోషపరచుటకు పేతురును కూడ అలా చేయాలని అనుకొనినాడు.

మన తరువాత పాఠములో, విగ్రహారాధికులైన అన్యులు క్రీస్తులోనికి తేబడిన తరువాత సంఘ లక్షణములు ఎలా మార్పు చెందినవో మనము గమనించుదము.

## చర్చ కొరకైన ప్రశ్నలు

ఎ. పాఠం పరిచయము.

1. లూకా రెండు వృత్తాంతములలో ఏమి సంభవించినదో దానిని హెబ్రీ గ్రంథకర్త ఎలా వివరించినాడు?
2. దేవుడు నిన్నెందుకు సృజించెను? అను దానికి సంబంధించి పరిశుద్ధాత్మ యొక్క ఒక పాత్ర ఏమిటి?
3. యేసు తన పరిచర్యను ముగించనంతవరకు పరిశుద్ధాత్మ తన పాత్రను ఎందుకు నెరవేర్చలేకపోయెను?
4. యేసు నిర్మిస్తున్న సంఘములో "నులివెచ్చని" ప్రజలకు స్థానము లేదా? ఎందుకు?
5. దేవుడు ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ఆయన నిత్యరాజ్యము కొరకు దేవుని కుమారులను అభివృద్ధిపరచుట. దేవుని పిల్లలు ఆత్మ ఫలములుగా వర్ణింపబడినారు. "ఆదామునందు క్రీస్తునందు" ఉన్న దేవుని పిల్లల నిరంతర కష్టము ఏమిటి?

బి. పాఠము.

1. యేసు రాజ్యము యొక్క "ప్రథమ ఫలములు" వాస్తవమగుట ఎప్పుడు సాధ్యమవుతుంది? "మనము ఆత్మయొక్క ప్రథమ ఫలములు"గా ఏ అర్థములో పౌలు దీని గురించి మాట్లాడినాడు?
2. పత్మాసు ద్వీపములో అపొస్తలుడైన యోహాను "ప్రత్యక్షత" కొరకు ఆరోగ్య కరమైన సంఘములుగా యేసు నిర్వచించిన , ఆత్మయొక్క ప్రథమ ఫలమైన సభ్యులగల సంఘమును వివరించుము.
3. సంఘ దీప స్తంభమును గూర్చిన ప్రత్యేకత ఏమిటి?

సి. మొదటి క్రీస్తు సంఘములు.

1. "మూడువేల మంది "రక్షింపబడిన ప్రజలతో" పెంతుకొస్తునాడు యేసు కట్టుటకు ప్రారంభించిన సంఘము, ప్రపంచములో అనేక ప్రాంతములలో దేవుని కొరకు సంఘములు కట్టుట ప్రారంభించినట్లు ఆయనకు ఎలా సేవజేసినది?
2. యేసు అధిపతి రక్షకుడు అయిన తరువాత మొదటి శతాబ్దములో అధిక భాగము "యేసు సువార్త యొక్క ప్రథమ ఫలములు" అయిన ప్రజలను వివరించుము?
3. పెంతుకొస్తు తరువాత మొదట శతాబ్దములో యేసు కట్టిన సంఘమును సంబోధిస్తూ హెబ్రీ పత్రిక ఎందుకు వ్రాయబడినది?
4. హెబ్రీ పత్రిక పొందిన సంఘము యొక్క సమస్య సిద్ధాంత పరమైనదా లేక ఆత్మీయ ఎదుగుదల సమస్య?
5. అన్యులకు "విశ్వాస ద్వారము" తెరువబడిన తరువాత క్రియాత్మిక కేంద్ర బిందువైన సంఘము పేరు తెలుపుము?
6. "అన్యులకు అపొస్తలుడు"గా పౌలు యేసుచేత వ్యక్తిగతముగా నియమింపబడి నప్పటికి, మొదట ఎవరు పంపబడ్డారు? యేసు మంచి నిర్ణయం తీసికొన్నా డని కొంచెం అనుమానంగా ఉన్నది. ఈ సమయములో ఈ స్థలములో యేసు పౌలును తప్పించుటలో కొన్ని సాధ్యమైన కారణములేమిటి?
7. యూదులతో, అన్యులతో యేసు తన సంఘమును కట్టుట ప్రారంభించక ముందు, అనేక సంవత్సరములు యూదులు తిరిగి జన్మించుటకు యేసు అవకాశమిచ్చుటకు కొన్ని కారణములు ఏమై ఉంటాయి?
8. "భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదింపబడును" (ఆది. 12:3) అని అబ్రాహాముతో చేసిన నిబంధనకు దేవుడెలా విశ్వాస పాత్రుడుగా ఉన్నాడు?